

ఆర్‌టిసి డిపోలోని దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి -కందుకూరు: స్థానిక ఆర్‌టిసి డిపోలోని వ్యాపార దుకాణాలను శుక్రవారం డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపోలో అమ్ముడవుతున్న వస్తువులు, తినుబండారాలు అన్ని నిర్ణీత రేట్లకే అమ్ముతున్నారా లేదా, వారికి కేటాయించిన వస్తువులనే అమ్ము తున్నారా అని ప్రతి షాప్‌కి వెళ్లి అడిగి తెలుసు కున్నారు. ప్రతి షాప్ యజమానికి తగిన సూచనలు చేసి, వినియోగదారుల సౌకర్యార్థం ధరల బోర్డ్ పెట్టాలని తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా డిపోలోని మల, మూత్ర విసర్జనశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు ఉచిత మంచి నీరు డిపోలో ఏర్పాటు చేసి ఉన్నవి ప్రయాణికులు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా అసౌకర్యం కలిగితే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం చేశాం..!

..ప్రశాంతంగా ఓటు హక్కు ..వినియోగించుకోండి ..కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు

మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ నియోజకవర్గం పరిధిలో ఈ నెల 13వ తేదీన జరి గనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను ప్రశాంత వాతా వర ణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు.శు క్రవారం కలెక్టర్ టోలో తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయుటకు ప్రతి మండలంలో ఎంసిసి టీములను, ఎఫ్.ఎస్.టి టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమా లను పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులు ఎంఎల్‌సి ఎన్నికకు సంబంధించి 1,07,635 మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన 8,165 మంది ఉన్నారన్నారు.జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్ల పరిధిలో పోలింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు ఆయా డివిజన్ పరిధిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రెసెప్షన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేశా మన్నారు. జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కలకు సంబంధించి మొత్తం 169 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు. అందులో పట్టభద్రులు ఎ మ్మెల్సీ ఎన్నికకు 129 పోలింగ్ కేంద్రా లను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. గత ఎన్నికల సంఘ టనల దృష్ట్యా 95 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. అందులో 79 పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలు, 16 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు ఉన్నా యన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తిం చుటకు అవసరమైన మౌలిక సదుపా యాలు ఏర్పాటు చేశామన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్కును ఏర్పాటుతో పాటు వేసవికాలం దృష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లకు తాగునీటి సదుపాయం ఉంటుందన్నారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికకు 284 పెద్ద బ్యాలెట్ బాక్సులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 88 మీడియం బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తు న్నామ న్నారు. పోలింగ్ అయిన వెంటనే జిల్లాలోని 4 డివిజన్లలోని రెసెప్షన్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను నేరుగా చిత్తూరుకు పంపుతామన్నారు. ఎన్నికల నిర్వహణకు 1350 మంది పోలీసు సిబ్బందిని, 1729 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధుల్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ సదు పాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సదుపాయం నేటి వరకు ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు 301 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్‌స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఓటర్ స్లిప్పుతో పాటు ఓటరు తప్పనిసరిగా ఏదైనా ఒక ఫోటో గుర్తింపు ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ వంటి 12 రకాల ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైన గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడంతో పాటు సూక్ష్మ పరిశీల కులను నియమించడం జరిగిందని తెలిపారు. 11వ తేదీ సా యంత్రం 4 నుంచి 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు ఎగ్జిట్ పోల్ నిర్వహించడం గాని, ఎన్నికల ఒపీనియన్ పోల్ సర్వే నిర్వహించడం గాని చేయరాదని కలెక్టర్ వివరిం చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, అడిషనల్ ఎస్.పిలు హిమవతి, శ్రీనివాసరావు, డిఆర్‌ఒ వెంకట నారాయణమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక

ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -కందుకూరు: రెవెన్యూ డివిజన్లో శాసన మండలి ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక చెప్పారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శు క్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డివిజన్లో 14,505 ఓట్లు పట్టభద్రులు, ఉపాధ్యాయులు నమోదై ఉన్నారని చెప్పారు. వీరందరూ ఓటు హక్కు వినియోగిం చుకోవడానికి వీలుగా 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఐదు, బాలుర పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఓట్లు నమోదైన వారికి ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయిందన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఓట్లు నమోదైన వారిలో 91 మంది అడ్రస్సులు తెలియకపోవడం వల్ల స్లిప్పులు ఇవ్వలేకపోయామని వారు ఎన్నికల రోజైనా స్లిప్పులు తీసుకొని ఓటు హక్కు వినియో గించుకోవచ్చు చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులు ఎవరూ స్లిప్పులు పంపిణీకి అనుమతి లేదని చెప్పారు. డిఎస్‌పి కండే శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరాయకొండ రోడ్డు వైపు నుంచి ఓటు వేయడానికి వచ్చేవారు వారి వాహనాలను తహశీల్దార్ కార్యాలయంలో పెట్టుకొని రావాలన్నారు. కనిగిరి రోడ్డు వైపు నుంచి వచ్చేవారు వారి వాహనాలను హైస్కూల్ ప్రాంతంలో ఉంచుకొని ఓటు వేసి వెళ్లాలని చెప్పారు. ఎన్నికలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.

ఉద్యోగులకు వైసిపి ప్రభుత్వం పంగనామాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ విధానం రద్దు చేస్తూ సంతకం చేస్తుందంటూ నమ్మబలికి అధికారాన్ని చేజిక్కించుకున్న అనంతరం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు పంగనామాలు పెట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు నగరంలో వామపక్ష పార్టీలు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని స్వతంత్ర పార్కు నుంచి సండే మార్కెట్, గాంధీబొమ్మ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. భారీ ప్రదర్శన అనంతరం చేపట్టిన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీని వాసరావు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కిందట అధికారం కోసం మాటతప్పను.. మడమ తిప్పను అంటూ సిపిఎస్ విధానం రద్దు చేసి ఒపిఎస్ విధానం అమలు చేస్తామంటూ ఆర్భాటంగా హామీలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా సిపిఎస్ విధానాన్ని పక్కనపెట్టి ఒపిఎస్ కాదు జిపిఎస్ అమలు చేస్తామంటూ కొత్త ప్రతిపాదనలను ఉద్యోగుల, ఉపాధ్యాయుల ముందుకు తీసుకొచ్చి ౦ దన్నారు. ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని లెక్కవేస్తే ఒక్కొక్క ఉద్యోగికి సగటున వైసిపి ప్రభు త్వం రూ.4 లక్షల అందజేయాల్సిందన్నారు. ఉద్యో గులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందజే యాల్సిన నగదును ఏడాది కాలంలో దశల వారీగా అందజేస్తా మని హామీ ఇచ్చిం దన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్న ఆలోచ నతో ఒకొక్క ఉద్యోగికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు నగదు అందజేసి వైసిపి బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరడం హేయమన్నారు. ఉద్యోగులు వాస్తవానికి రూ.25 లక్షలు కోల్పోయి, ప్రస్తుతం అందజేస్తున్న రూ.5 వేలకు, రూ.10 వేలకు ఆత్మ అభిమానాన్ని ఫణంగా పెట్టి ప్రభుత్వానికి లొంగిపోరన్నారు. 2018 నుంచి నేటి వరకు అధికారంలోని ఏ ప్రభుత్వమూ డిఎస్‌సి ప్రకటించకపోవడం దారుణమన్నారు. విదేశాల పేరుతో ఢిల్లీలో ఉన్న వారిని తీసుకొచ్చి విదేశీయులు వీరే అంటూ విదేశీ పెట్టుబడు దారులు రాష్ట్రానికి వస్తున్నారంటూ మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేస్తున్న ఉద్యమానికి వామపక్ష పార్టీలు సిపిఎం, సిపిఐలు సంఘీభావం, మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరిం చాల న్నారు. ప్రజా సమస్యలపై చట్ట సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సభ్యులు కావాలని, దీనిని దృష్టిలో పెట్టుకొని పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి, పి.బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, సిపిఎం నగర, రూరల్ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వర రావు, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, ఐద్వా నాయకురాలు కె.పద్మ, అంగన్‌వాడీ నాయకులు రెహనాబేగం, ఆవాజ్ నాయకులు రషీద్, నాయకులు అల్లాడి గోపాల్, మూలం ప్రసాద్, పి.సూర్యనారాయణ, కాయం శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసులు, కె.పెంచల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటితో ప్రచారానికి తెర..!

చావకింద నీరులా వ్యవహారాలు వైసిపిలో ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబందించి నేటితో తెర పడనుంది. పిడిఎఫ్, వైసిపి, టిడిపి, ఇండిపెండెట్ అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికలకు అందరు అభ్యర్థులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. అధికారపార్టీ నేతలు తాయిలాలు, నగదు పంపిణీ, బెదిరింపులకు దిగుతున్నట్లు సమచారం. కొన్ని చోట్ల పిడిఎఫ్, టిడిపి అభ్యర్థులు ప్రతిఘటిస్తున్నారు. అధికా రులకు తెలిసినా మౌనంగా ఉంటున్నారు. ఎలాగైనా ఓటర్లను ప్రలోభపెట్టడానికి శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు.

తూర్పు రాయలసీమ ఎన్నికలు సాధా రణ ఎన్నికల వలే సాగు తున్నాయి. మేధావులు ఎన్నికలకు పేరున్న ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం పెరిగి పోయింది. అధికార వైసిపి రెండు ఎంఎల్‌సి సీట్లు గెలుచుకోవాలని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. ఓటర్లు చేర్పించుకునేటప్పటి నుంచి ఇప్పటి వరకు ఏం చేయాలో అన్ని చేస్తున్నారు. పిడిఎఫ్ టీచర్ అభ్యర్థిగా పి.బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. అప్పటి నుంచి మూడు జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత పిడిఎఫ్ అభ్యర్థులకు కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. టిడిపి గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా శ్రీకాంత్ రంగంలో ఉన్నారు. వైసిపి టీచర్ అభ్యర్థిగా పి.చంద్రశేఖర్‌రెడ్డి, గ్రాడ్యు యేట్ అభ్యర్థిగా పి.శ్యామ్ ప్రసాద్‌రెడ్డి పోటీలో ఉన్నారు. అందరూ ప్రచారం పూర్తి చేశారు. ఎన్నికల సంఘం అదేశాల మేరకు నేటి సాయంత్రం 4 గంటలకు ప్రచారం ముగియనుంది. 13వ తేదీ 4 గంటల వరకు ఎలాంటి ప్రచారం చేయవద్దని కలెక్టర్ ప్రకటిం చారు. గురువారం నుంచి అధికార పార్టీ తాయిలాలు పంపిణీ చేస్తుంది. డబ్బు, గిఫ్ట్ ఇస్తున్నట్లు తెలు స్తోంది.కొందరికి నగదు రాకపోవడం, ప్రభుత్వంపై వ్యతిరేకత తమకు ప్రతికూల ఫలితాలు వస్తాయని అధికారపార్టీ నేతలు ఆందోళన చెందు తున్నారు. పోలీసులు నిఘా పెట్టి అక్రమాలను అరికట్టాల్సి ఉంది.

సావిత్రి బాయి పూలే వర్ధంతి

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక వైసిపి కార్యాలయంలో భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్య ంలో శు క్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వైసిపి నాయకులు సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రఫీ, కిషోర్ ,జాజుల కోటేశ్వరరావు, మాల్యాద్రి ,గంగిరెడ్డి, రహీం, నారయ్య , కొండయ్య, కొండయ్య, గాండ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి-వెంకటాలచం: ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. స్థానిక స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణలో శుక్రవారం స్వర్ణ భారత్ ట్రస్ట్, మెడికవర్ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న పాశ్చాత్య పోకడలకు దూరంగా, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను విస్తతంగా పెంపొందించేలా ప్రసార మాధ్యమాలు ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఆధునిక సమాజంలో మారిన ప్రజల ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో వచ్చిన మార్పులతో అనేక ఆరోగ్య సమస్యలు సంభవిస్తున్నాయన్నారు.

మాట్లాడుతున్న ఎం.వెంకయ్యనాయుడు

ప్రధానంగా 40 శాతం మంది కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు వైద్యులు పేర్కొనడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రతి ఒక్కరూ మన దేశ పురాతన ఆహారపు అలవాట్లకు ప్రాధాన్యతనిస్తూ, రాగులు, సజ్జలు, కొర్రలు, సామెలు ఇతర చిరుధాన్యాలను ఎక్కువగా వినియోగించి వ్యాధులకు దూరంగా ఉండాలని, ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. తాజా కూరగాయలు, బాగా ఉడికించిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. నడవడం, సైకిల్ తొక్కడం, యోగా వంటి వ్యాయామాలను మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. సెల్ ఫోను అధికంగా వినియోగించడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దానిని ఒక సాధనంగా మాత్రమే వినియోగించాలని, పరిమితి దాటితే అనర్థాలు తప్పవన్నారు. ప్రధానంగా యువత సమయానికి భోజనం చేయడం, నిద్రపోవడం వంటి అలవాట్లను తప్పక పాటించాలన్నారు. . ఆరోగ్యానికి సంబంధించి కథనాలు పదేపదే చూపించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్, సెంట్రల్ హెడ్స్ మహేశ్వర్ రెడ్డి, గణేష్, ఉదయ్ భాస్కర్, వైద్యులు దీక్షాంతి నారాయణ్, మాధవ దేశాయ్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -గుడ్లూరు: మండలంలో పండ్ల తోటలు సాగు చేసుకుని ప్రభుత్వం చెల్లించే సబ్సిడీ డబ్బులు కోసం మూడేళ్లుగా ఎదురుచూసిన ఫలితం లేకుండా పోయిందని సభ్యులు ఉద్యానవన శాఖ అధికారులపై ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన గుడ్లూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. మామిడి సపోటా జామ బత్తాయి బొప్పాయి తదితర పంటలు సాగు చేసుకున్న రైతులకు సబ్సిడీ కింద నగదు చెల్లిస్తామని ఇంతవరకు చెల్లించకపోవడంతో పొట్లూరు సర్పంచి పి సుబ్బరాజు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశంలో ప్రతిసారి పండ్ల తోటలకు సబ్సిడీ మంజూరు చేస్తామని వెళ్ళబుచ్చుతున్నారన్నారు. పండ్ల తోటల్లో వస్తున్న తెగుళ్ల నివారణకి ఉద్యానవన శాఖ అధికారులు ఒక్కసారి కూడా సందర్శించడం లేదని జెడ్‌పిటిసి సభ్యులు అధికారులను నిలదీశారు.

మొక్కుబడిగా సమావేశాలకు రావడం కాదు రైతులకు అందుబాటులో ఉండి తెగుళ్ల నివారణకు అర్హులైన రైతులకు సబ్సిడీ మంజూరు చేయడంలో శ్రద్ధ చూపాల అన్నారు. మండలంలో మండలంలో 61 మంది కౌలు రైతులను గుర్తించి వారి పేర్లు నమోదు చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ తెలిపారు. బ్యాంకు ఖాతాకి ఆధార్ లింక్ చేయడానికి ఈ కేవైసీ ఇప్పటికి మూడు వేల మంది చేయించుకోలేదని వారందరూ ఈ కేవైసీ చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు పొందుతారని ఎఒ తెలిపారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ మారుతి రావు అన్నారు. కుక్క కాటు బాధితులు పెరిగిపోతున్నారని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుక్క కాటుకు నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచులు సభ దష్టికి తీసుకువచ్చారు. ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, విద్యుత్ శ్రీనివాసులు, ఎపిఒ వినయ్, సూపర్‌వైజర్లు కామేశ్వరి ,సర్పంచులు చాపల రమణయ్య ,పాలకుర్తి శంకర్ ,పాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న హెచ్‌ఎం అనురాధ

హెచ్‌ఎం అనురాధకు పురస్కారం

ప్రజాశక్తి -కందుకూరు: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కుల కోసం ఉద్యమం చేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్రోణాదుల అనురాధకు శ్రీరామ సాయిబాబా ప్రతిభా పురస్కారాన్ని శుక్రవారం అందజేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ఈ పురస్కారాన్ని అనురాధకు అందజేశారు. ఈ సందర్భంగా చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా ప్రధాన ఉపాధ్యాయురాలు ద్రోణాదుల అనురాధకు శ్రీరామ సాయిబాబా ప్రతిభా పురస్కారాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి మా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ తరపున ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్నమూరి శ్రీను పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి -కందుకూరు: పిడిఎఫ్ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పోకిరెడ్డి బాబురెడ్డిని గెలిపించాలని ఏఐటియుసి, సిఐటియు నాయకులు కోరారు. స్థానిక కోటారెడ్డి భవన్లో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె సల్మా, ఎఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనందమోహన్, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌ఎ గౌస్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు దాసరి వెంకట్రావు, ఎఐటియుసి నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉలవపాడు: ఎంఎల్‌సి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఉలవపాడు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద శు క్రవారం సమావేశం జరి గింది. ఈ సమావేశంలో అంగన్వాడీలు ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, అంగన్వాడీ యూనియన్ నాయకులు సిహెచ్ ఇందిరావతి, వాకా లతారెడ్డి, డి రమాదేవి, నాగమణి, బి మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివిధ కోర్సుల్లో శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక ప్రభుత్వ ఐటిఐ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, సంయుక్త ఆధ్వర్యంలో పిఎంకెవివై 4.0 పథకం ద్వారా కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఏప్రిల్ నుంచి ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ ఐటిఐ, కందుకూరు ప్రిన్సిపల్ జె.హెచ్. హర్షవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రిషియన్ డొమెస్టిక్ సోలుషన్స్, అసి స్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, టూ వీలర్ సర్వీస్ అసిస్టెంట్ కోర్సులలో శిక్షణ ఇవ్వ బడునని తెలియజేశారు. పై కోర్సులలో చేరుటకు అభ్యర్థులు 18 సంవత్సరాలు నిండి ఉండవలెను. పదవ తరగతి పాసై ఉండాలి. పదవ తరగతికి పైన చదివినవారు అర్హులు. ఈ నెల14వ తేదీ నుంచి ప్రభుత్వ ఐ.టి.ఐ., కందుకూరులో పైన తెలిపిన కోర్సులలో చేరుటకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడును. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డ్, ఫోన్ నెంబరు, ఇ-మెయిల్ ఐడితో ప్రభుత్వ ఐ.టి.ఐ.సంప్రదించాలని కోరారు.

పేద పిల్లలకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -కందుకూరు: డివిజన్ జీవనజ్యోతి వికలాంగుల వికాస సేవా సమితి ఆధ్వర్య ంలో స్థానిక విప్ప గుంట రోడ్డులోని పూరి గుడిసెలలో నివ సిస్తున్న పేద పిల్లలకు శు క్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ తాలూరి సుప్రియ సురేష్ సహకారంతో ఆమె పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు, శీలం అరుణా వెంకటేష్, విశ్వ, మైత్రేష్, రామకష్ణ, ఎమేల్యరవి, చిన్నారులు సామ్యేలు, రూతు పాల్గొన్నారు.

14 నుంచి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-సైదాపురం: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 14వ తేదీన పిల్లలకు నులి పురుగులమాత్రల పంపిణీ చేయడం జరుగు తుందని ఎంపిడిఒ కార్యాలయ ఎఒ పురుషోత్తమ శివకుమార్ తెలిపారు. నులిపురుగుల నివారణ టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమంపై శుక్రవారం సమావేశం జరిగింది. సమావేశంలో ఎంఇఒ దయాకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎఎన్‌ఎంలు, అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు: కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా శుక్రవారం మండలంలోని ఎంపిపి స్కూల్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ గవర్నమెంట్ స్కూల్, కాలేజ్ ప్రయివేటు పాఠశాలలు అందరు హెడ్మాస్టర్లకు మండల ప్రజా పరిషత్, ఉలవపాడు వారి కార్యాలయం నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన డాక్టర్స్ ద్వారా ఎన్‌డిడి మెడిసిన్ కిట్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎల్. చెంచమ్మ, రాజ్య లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి, సిపిఎం నాయకులు

వైసిపి ఓటమే లక్ష్యంగా పనిచేయాలి

పిడిఎఫ్, టిడిపి సహకారం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తూర్పురాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా పనిచేయాలని పిడిఎఫ్, టిడిపి నేతలు అన్నారు. శుక్రవారం అల్లీపురంలోని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో ఇరువురు నేతలు కలిశారు. పరస్పర సహకారంతో అధికారపార్టీని ఓడించాలని నిర్ణయించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ పోటీ ఉండడంతో రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి వేసేలా సహకారం అందించుకోవాలన్నారు. వైసిపి అరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతికి ఈ ఎన్నికలు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎవరి అభ్యర్థికి వారు తొలి ప్రాధాన్యత ఓటు వేసుకొని, రెండో ప్రాధాన్యత ఓటు విషయంలో ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పిడిఎఫ్ టీచర్ అభ్యర్థి పి. బాబురెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రెడ్డి, చంద్రరాజగోపాల్, కె. అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

ఉద్యోగ భద్రతపై మినిమం టైంస్కేల్ ఇవ్వాలి

టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డి



ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి, నాలుగేళ్లు కావస్తున్నా ఒక్కరిని కూడా రెగ్యులర్ చేయలేదని,.. అవుట్‌సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్ టైం అకాడమిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరుతో అతి తక్కువ జీతాలతో పని చేయించుకుంటున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని పిడిఎఫ్ పక్షాన శాసనమండలిలో కషి చేస్తామని తూర్పు రాయలసీమ పిడిఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. బాబురెడ్డి అన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులందరికీ వచ్చేలా కషి చేస్తామని తెలిపారు. తాత్కాలిక ఉద్యోగులందరూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చట్టం ఉన్నా ప్రభుత్వం అమలు చేయకపోవడం వివక్షతో కూడిందన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని వెంటనే ప్రభుత్వ హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలంలో పోరాటం చేస్తామని కాంట్రాక్ట్, తాత్కాలిక ఉపాధ్యాయులకు,అధ్యాపకులకు, ఉద్యోగులకు అండగా నిలబడతామని తమకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బాబు రెడ్డి పొక్కిరెడ్డి కోరారు..

ప్రలోభాలకు లొంగని వారిపై ఒత్తిడి

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అధికారపార్టీ అభ్యర్థి ఓటర్లను డబ్బుతో కొనాలని ఒత్తిడి తెస్తున్నారు. డబ్బు సంచులతో ఇళ్లకు, పాఠశాలలకు వెళ్లి డబ్బు తీసుకోవాలని ఇబ్బంది పెడుతున్నారు. డబ్బు తీసుకోని వారిపై బెదిరింపులకు దిగుతున్నారు. చైతన్య వంతమైన ఉపాధ్యాయులు ఈ అక్రమాలను ధైర్యంతో ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పిఆర్‌సి అరియర్స్, పెండింగ్ డిఎలు కోట్లాది రూపాయలు ఆర్థిక బిల్లులు ఇవ్వకుండా వేధిస్తూ ఇప్పుడు ఎన్నికల్లో ఐదు వేలతో ఉపాధ్యాయులను కొనాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఇది హేయమైన చర్య అని అన్నారు. అందరూ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ

గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-జలదంకి : రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్‌కు విన్నవించుకున్నారు. సివిల్‌సప్లై ప్రకారం కొనకుండా మిల్లర్ల దయ దాక్షిణ్యాలకు రైతులను వదిలి వేస్తున్నారని జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక, కమ్మవారిపాలెం, చామదల గ్రామాలలోని రైతులు జాయింట్ కలెక్టర్ జెసి కూర్మానాథ్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 30శాతం పైన మిల్లర్లకు తోలినారని మిగతా 70 శాతం ధాన్యాన్ని అయినా ప్రభుత్వం రేటు ప్రకారం రూ.17,500 ప్రకారం బస్తాలు ఇచ్చి కొనుగోలు చేయాలని రైతులు కోరారు. ఒక్క బ్రాహ్మణక్రాకలో మాత్రమే ఇప్పటికే లక్ష బ్యాగులు అవసరమైతే 5వేలు బ్యాగులు మాత్రమే ఇచ్చినారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

పత్తి పంటలు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలం పడమటినాయుడుపల్లె రైతు భరోసా కేంద్రం పరిధిలోని పత్తి పంటలను కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ కుమార్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆర్.బి.కె. పరిధిలో సుమారుగా 200 ఎకరాలలో ప్రత్తి సాగుచేస్తున్నారని రైతులు అందరూ శాస్త్రవేత్త సలహాలు పాటించి పురుగులు, తెగుళ్ల నివారించు కోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఆర్‌బికె పరిధిలో ప్రత్తి పంట 2, 3 నెలల దశలో ఉన్నందున గులాబీ రంగు పురుగు ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. గులాబీ రంగు పురుగు, రసం పీల్చే పురుగులను సామూహిక నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గులాబీ రంగు పురుగు నివారణకు ముందుగానే సింథటిక్ పైరిత్రైడ్ మందులను పిచికారి చేయరాదని శాస్త్రవేత్త సలహాలను పాటించాలన్నారు. మండల వ్యవసాయాధికారి రామ్మోహన్, గ్రామ వ్యవసాయ అధికారులు ప్రశాంతి, సురేష్ పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి 834 పొగాకు బేళ్లను శుక్రవారం రైతులు తీసుకురాగా 746బేళ్లను పలు కంపెనీల వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 87పొగాకు బేళ్లు తిరస్కరించారు. వీటిలో ఎన్ఎస్ 18, ఎన్‌బి 62, సిఆర్ 07 ఉన్నాయి. కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 కాగా కనిష్ట ధర రూ.197, సగటు ధర రూ.199.11నమోదైంది, ఈ వేలంలో 6మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత కొమరిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎం.వి.చలపతి తన తండ్రి ముడిమి వెంకటస్వామి జ్ఞాపకార్థం శుక్రవారం మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ మైక్ సెట్‌ను వారి తల్లి ముడిమి రామలక్ష్మమ్మ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ పాఠశాల అవసరాలను గుర్తించి పాఠశాలకు మైక్‌సెట్‌ను బహూకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన కలిశెట్టి రాజేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు కర్నూలు రమణయ్య, మురళీమోహన్, అశోక్, వెంకటరెడ్డి, మాధవరావు, సురేంద్ర, ఒబయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో నియంతృత్వం తెలియదా..? : వైసిపి

ప్రజాశక్తి-కావలి : టిడిపి ఎంఎల్‌సి ఎన్నికలు పరిశీలకులు వద్ద కుమారరాజా.. టిడిపిలో ఉన్న నియంతపాలన తెలియదా.. అని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పందిటి కామరాజు (సురేష్) విమర్శించారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయనతోపాటు వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనుమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, తదితర నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో వైసిపి నిలబెట్టిన 18మంది యం.యల్.సి.అభ్యర్థులలో 90శాతంమంది ఎస్.సి. కులాలకు చెందినవారిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేశారని, ఆనాడు ఎస్.సి.అభ్యర్థి వద్ద రామయ్యను పక్కనబెట్టి, అగ్రకులస్థులకి రాజ్యసభ సీటు కట్టబెట్టిన చంద్రబాబు కంటే జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మేలు అని అన్నారు. ఎంఎల్‌సి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కొండబిట్రగుంట తిరునాళ్లను బాగా చేసిన సందర్భంగా టీచర్లు ఉపాధ్యాయులను కలిసి అభినందిస్తే, దాన్ని చూపించి, ఎంఎల్‌సి టీచర్లను తన అభ్యర్థికి ఓటు వేయమని కోరారంటూ.. బీదరవిచంద్ర టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ప్రెస్‌మీట్‌లో విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు మండవ కృష్ణారావు, కనుపర్తి రాజశేఖర్, ఖమర్‌బాబు, కుందుర్తి కామయ్య, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పోలీస్ అరెస్ట్

ప్రజాశక్తి-కావలి : తాను పోలీసునని చెపుతుంటూ, ప్రజలను మోసం చేస్తూ, దొంగతనాలకు పాల్పడుతున్న బండి రామకృష్ణ అనే నిందితుడిని శుక్రవారం డిఎస్‌పి వెంకట రమణ ఆదేశాల మేరకు అల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు డిఎస్‌పి కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో డిఎస్‌పి వెంకటరమణ మాట్లాడుతూ పోలీసునని ప్రజలను మభ్యపెడుతూ పలు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని ఒక హీరో ఎక్స్‌ట్రీమ్, టివిఎస్ ఎక్సెల్ మోటారు సైకిళ్లతోపాటు అల్లూరు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇతను బోగోలు మండలం కడనూతల గ్రామ వద్ద అరెస్ట్ చేశారు, కోర్టుకు హాజరుపెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కావలిరూరల్ సి.ఐ.రాజేష్, అల్లూరు పోలీసు సిబ్బందిని అభినందించారు.

జిల్లాలో 697 హెచ్‌టి సర్వీసులు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో సుమారుగా 697 హెచ్‌టి సర్వీసులున్నాయని, ఈ సర్వీసులతో ప్రతినెలా సంస్థకు రూ.90 కోట్లు మేరకు చెల్లింపులు రూపంలో చెల్లింపులుంటాయని ఎస్‌ఇ బి.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. విద్యుత్ భవన్‌లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు ఆదేశానుసారం హెచ్.టి.వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లాలోని అన్ని డివిజన్ల నుంచి వినియోగదారులు పాల్గొంటారన్నారు. హెచ్‌టి వినియోగదారుల చెల్లింపులు సంస్థకు అవసరం చాలా ఉందన్నారు. శుక్రవారం విద్యుత్ భవన్‌లో నిర్వహించిన హెచ్.టి.వినియోగదారుల సదస్సుకు వచ్చిన వినియోగదారుల సమస్యలను తెలుసుకున్నారు. నాయుడుపేట ప్రాంతంలోని గ్రీన్ టెక్ కు చెందిన వినియోగదారుడు, సూళ్లూరుపేట ప్రాంతానికి చెందిన తారకేశ్వర్, మరి కొంత మంది వినియోగదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ జిల్లాలోని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కృష్ణ ప్రసాద్, స్వర్ణలత్, సోమశేఖర్ రెడ్డి, జయకృష్ణా రెడ్డి, జనార్ధన్, పరంధామయ్య, విజయ్ కుమార్‌రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, సురేష్, కృష్ణ మోహన్, హెచ్.టి.వినియోగదారులు పాల్గొన్నారు.

వ్యక్తిగత భద్రత అవసరం

- పోర్టు సిఇఒ జి జె రావు

ప్రజాశక్తి-నెల్లూరు : అదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు కార్మికులు వ్యక్తిగత భద్రతతో పాటించాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జి జె రావు పేర్కొన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతా వారోత్సవాల్లో ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భద్రతతో మెలగాలని ఆయన ఉద్యోగులకు కార్మికులకు సూచించారు. పోర్టులో భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది భద్రతా చర్యలు పాటించిన మెరైన్ డిపార్ట్‌మెంట్‌కు ఆయన రోలింగ్ షీల్డ్ అందించారు. పది రోజులు పాటు భద్రతా వారోత్సవాలలో పాల్గొన్న అందరిని అభినందించారు. భద్రతా వారోత్సవాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకాలు అందించారు. విధి నిర్వహణలో ప్రతిజ్ఞచేయ భద్రతా చర్యలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సేఫ్టీ హెడ్ రామకృష్ణ, జి వేణుగోపాల్, మోహిత్ శేఖర్, శ్రీకాంత్, పాడియా, హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో 33 కెవి లైన్ మెయింటెనెన్స్ మరమ్మతులు, చెట్ల తొలగింపు కారణంగా మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎ.ఇ.శ్రీహరి శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని సబ్ స్టేషన్ 33/11 సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆత్మకూరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆత్మకూరు టౌన్ బి నరసింహారావు తెలియజేశారు. ఈ విషయం ఆత్మకూరు పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి
13వ తేదీన జరిగే తూర్పు రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థులు ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలలో పిడిఎఫ్ టీచర్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డిలకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ మేరకు స్థానిక సురే చెంచురెడ్డి భవనంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఎఐఎడబ్ల్యూయు జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, బికెఎంయు జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు వేలమూరి శివశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. శాసన మండలిలో నిరుద్యోగులు కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ వంటి వెట్టిచాకిరీ విధానాల రద్దుకు రెగ్యులర్ ఉద్యోగాల కల్పన కోసం పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు శాసనమండలిలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకను వినిపించే పిడిఎఫ్ అభ్యర్థులను శాసన మండలికి పంపాలని వారు కోరారు. తాము ప్రశ్నించే వారము కాదు పరిష్కరించే వారమని కొందరు అంటున్నారని, ఆచరణంలో ఈ మూడున్నర సంవత్సరాల్లో సమస్యలను పరిష్కరించకుండా మరిన్ని ఉద్యోగుల, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల సమస్యలను వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. కావున ఈ ఎంఎల్‌సి ఎన్నికలలో మీగడ వెంకటేశ్వర రెడ్డికి, పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సమావేశంలో కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.ఆంథోనిబాబు, బత్తల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ ప్రాంతాలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని శుక్రవారం డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దల సభలో నిరుద్యోగులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, ఉపాధ్యాయ, కార్మికవర్గం, ప్రయివేట్ విద్యాసంస్థల లెక్చరర్ల ఉపాధ్యాయుల, తరపున ప్రశ్నించే అభ్యర్థి పిడిఎఫ్ తరపున పట్టభద్రుల నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డికి కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, జి మధుసూదన్ రావు, ఎస్.కె అమీర్ బాషా, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, రమేష్, డివైఎఫ్ఐ నాయకులు పసుపులేటి పెంచల నరసింహం, గోచిపాతల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 13వ తేదీన జరగనున్న శాసనమండలి ఎన్నికలలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో ప్రజాసంఘాల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులను కొనుగోళ్ల ద్వారా గెలవాలనుకునే వారికి తగిన గుణపాఠం ఉపాధ్యాయులు నేర్పించాలని పిల్లలకు నైతిక విద్యను నేర్పిస్తున్నట్లే ఎంఎల్‌సి ఎన్నికలలో ఓట్లను కొనుగోలు చేయడం ద్వారా గెలవాలనుకునే వారికి ఓడించి నైతిక విద్యను బోధించాలని ఆవాజ్ రాష్ట్ర నాయకులు పఠాన్ యస్దాని భాషా తెలిపారు. ప్రయివేటు ఉపాధ్యాయులకు కనీస వేతనాలను కూడా ఇవ్వని ప్రభుత్వం వారికి కనీస అవసరాలు తీర్చని ప్రభుత్వం రూ.5వేలకు వారిని కొనుగోలు చేయాలనుకునే వారికి తగిన గుణపాఠం ఈ ఎన్నికలలో చెప్పాలని అందుకు పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు లక్కు కృష్ణ ప్రసాద్ ఉన్నారు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజక వర్గ పరిధిలోని 30వ డివిజన్ డాక్టర్ రామచంద్రారెడ్డి నగర్ ప్రాంతంలో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి, టీచర్స్ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్, కండె కోటేశ్వరరావు, చెరుకూరి హజరత్తయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. 26వ డివిజన్ వేదాయపాలెం రైల్వే స్టేషన్ ఆవరణంలో ప్రయాణికులను ప్రజాసంఘాల నాయకులు కలిసి కరపత్రాలు పంపిణీ చేసి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి.సంపత్ కుమార్, 26వ డివిజన్ శాఖ కార్యదర్శి కాలేషా, పులిమి .నరసింహారెడ్డి, శ్రీనివాస బాబు, హాసరుద్దీన్, నానీ, శేషయ్య, అయ్యప్పగుడి ఆటోస్టాండ్ కార్మికులు పాల్గొన్నారు.

లారీ కిందపడి 20 గొర్రెలు మృతి

ప్రజాశక్తి-కొండాపురం

లారీ కిందపడి 20 గొర్రెలు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని నేకునాంపేటలో చోటుచేసుకుంది. వివరాల మేరకు... గ్రామానికి చెందిన నలగట్ల రాజారావు తన గొర్రెలను మేతకు తోలుకొని వెళ్తుండగా కొండాపురం నుండి లింగసముద్రం వైపు వెళుతున్న వరి కోత మిషన్ ఉన్న లారీ తూర్పుపాలెం మలుపు వద్ద అతివేగంతో వచ్చి అమాంతం గొర్రెల పైకి తీసుకెళ్లింది. దీంతో గొర్రెల మధ్య ఉన్న గొర్రెలు కాపరి రాజయ్య పక్కకు దూకడంతో ప్రాణాలు దక్కించుకున్నాడు. ఈ ప్రమాదంలో 15 గొర్రెలు అక్కడకు అక్కడకి మృతి చెందగా, మరో ఐదు గొర్రెలు చికిత్స చేస్తుండగా మృతి చెందాయి. లారీని వదిలేసి డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ప్రమాదంలో మరణించిన గొర్రెలు విలువ సుమారు నాలుగు లక్షలకుపైగా ఉంటుందని జీవనాధారం కోల్పోయిన రాజయ్య రాజయ్య కుటుంబ సభ్యులు కన్నీరు నిర్గ వినిపిస్తున్నారు. విషయం తెలుసుకున్న కొండాపురం ఎస్ఐ ఖాజావలి ఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. లారీ ఎవరిది అనేది తెలియాల్సి ఉంది. లారీని కొండాపురం పోలీసులు ట్రాఫిక్ అంతరాయంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కులదూషణ ఫిర్యాదుపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలం లోని రావూరు గ్రామంలో ఇటీవల టీ దుకాణం వద్ద జరిగిన సంఘటనలో ఎస్‌సి కులస్తుని కులం పేరుతో దూషించిన కారణంగా అందిన ఫిర్యాదుపై రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి శుక్రవారం సంఘటన స్థలంలో ఇరువర్గాలను విచారించి వాస్తవాలను తెలుసుకున్నారు. స్థానికులను విచారించారు. రూరల్ డిఎస్‌పితో పాటు కోవూరు సిఐ రామకృష్ణారెడ్డి, ఇందుకూరుపేట ఎస్ఐ వాసు ఉన్నారు.

సంధాని బాషాను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గవర్నమెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషాద్రి వాసు పేర్కొన్నారు. శుక్రవారం హైస్కూల్ ప్లస్ కళాశాలలో సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల బాలికలనుద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. 15వ తేదీ నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కళాశాల బాలికలకు హాల్ టిక్కెట్లు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. సంధాని బాషా రాజకీయ పలుకుబడి ఉండి, ఆర్థిక స్థోమత కలిగి ఉండి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాగే కళాశాలలో బోధన నిమిత్తం లెక్చల్ లెక్చరర్‌కు మూడు నెలల కాలానికి రూ.12వేలు బహూకరించి బాలికల శ్రేయస్సుకి పాటుపడ్డాడని తెలియజేశారు. ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఎం నాయకులు షేక్ సంధానిబాషా చేసిన సేవలను పలువురు కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు శేషాద్రి వాసు, ఉపాధ్యాయులు పుల్లయ్య, మధుసూదనశాస్త్రి, ప్రసాద్, నరేష్, డాక్టర్ ఎం.ప్రసాద్, పేరెంట్స్ కమిటీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున, తదితరులున్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

15వ తేదీ జరగనున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల ప్రశ్నాపత్రాలు శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ప్రశ్నాపత్రాల నిర్వహణ కస్టోడియన్ లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాలను ఎస్ఐ శివశంకరరావు ఆధ్వర్యంలో లాకప్ రూమ్‌లో భద్రపరిచారు. ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వాసుబాబు మాట్లాడుతూ తొలి విడతగా మొదటి సెట్ ప్రశ్న పత్రాలు ఆత్మకూరులో దారు కేంద్రాలకు సంబంధించి చేరాయి. మరో రెండు సెట్ ప్రశ్నాపత్రాలు ఆదివారం లోపు చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డిఒలు, అధ్యాపకులు రాజేశ్వరి, పెంచలయ్య, కమలహాసన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సాయిలెండి కళాశాలలో వార్షికోత్సవం

ప్రజాశక్తి-కొడవలూరు
మండలంలోని నార్తురాజుపాలెం సాయిలెండి డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక, సినీ నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకొన్నాయి. అనంతరం వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ కె.శశికాంత్రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువే ఆయుధంగా విద్యలో రాణించడం ద్వారా బంగారు భవిష్యత్తు పొందుతారన్నారు. ఇంటర్, డిగ్రీ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'కు ఎ గ్రేడ్

ప్రజాశక్తి-బిట్రగుంట
బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ న్యాక్ చే ఏ గ్రేడ్ గుర్తింపు సాధించినట్లు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఒక మైలురాయి అని సాధించిందని, విద్యార్థులకు చక్కని విద్యతో పాటు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కల్పించడం జాతీయస్థాయిలో గుర్తింపు పొంది మొదటి సైకిల్‌లో నాలుగు పాయింట్లు గానూ 3.17. సాధించి నందున న్యాక్ సంస్థ వారు ఏ గ్రేడును ఇచ్చినారని తెలిపారు. కాలేజీ స్థాపించిన నాటి నుండి గోల్డ్ మెడలను యూనివర్సిటీ స్థాయిలో సాధించడం మంచి ఉద్యోగ అవకాశాలను కల్పించడం, ప్రధాన ఉద్దేశంగా జాతీయస్థాయి కమిటీ గుర్తించినందున తమ కళాశాలకు ఏ గ్రేడ్ ఇచ్చినట్లు తెలిపారు. కళాశాలకు ఏ గ్రేడ్ సాధించడానికి సహాయ సహకారాలు అందించిన అధ్యాపకులకు అధ్యాప కేతర సిబ్బందికి వారికి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల చైర్మన్ కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి సతీమణి కళాశాల సెక్రటరీ శ్రీమతి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మైలురాయిని అధికమించి న్యాక్ చే ఏ గ్రేడ్, యుజిసి వారితో 2 ఎఫ్ సాధించినందుకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల పరిపాలన అధికారి ఆర్‌వి రమణారెడ్డి, న్యాక్ కోఆర్డినేటర్ వి.సునీల్ రెడ్డి, న్యాక్ కో కన్వీనర్ కె.జగదీష్, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఫూలే వర్ధంతి

ప్రజాశక్తి-నెల్లూరు

సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

కుల వివక్షకు వ్యతిరేకంగా, శూద్రులు, అస్పృశ్యులు మహిళల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ మహిళా సంఘం, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆలూరు తిరుపాలు, ఎస్‌కె మస్తాన్ బీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతులు నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు చేసిన మహోన్నతులన్నారు. నూతన వ్యవస్థ కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమాజంలోని కులతత్వం పురుషాధిక్య ధోరణలపై సమిష్టిగా పోరాడారన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలనీ తెలియజేశారు. వంద సంవత్సరాల క్రితమే బాల్య వివాహాలకు మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి, వితంతు పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా అగ్రవర్ణ కుల దురహంకార నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాటి సమాజాన్ని చైతన్యపరిచి ఉద్యమం నడిపారని అలాంటి సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకొని పోవడమే అందరి కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య, నాయకులు అల్లాడి గోపాలు, పారిచర్ల శ్రీనివాసులు, నూకలపాటి మోహన్, ఎస్‌కె షబ్బీర్, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహానా బేగం, ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె శంషాద్, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

కొండాయపాలెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కరరావు ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, సంధ్యా రాణి వాలంటీర్లు వినీత, రాశి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్న అధికారపక్షం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసిపి అభ్యర్థులు, అధికార పార్టీకి చెందిన నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నరని టిడిపి సిటీ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇసుక అక్రమ రవాణా, తోళ్ల పరిశ్రమ వంటి వాటిల్లో పర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి అక్రమాలకు పాల్పడి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఒక్క ఓటుకు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు ఖర్చు చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దోచుకున్న డబ్బుతో గ్రాడ్యుయేట్ ఓట్లను కొనుగోలు చేస్తున్నారనీ మండిపడ్డారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు అందరూ వైసిపి నేతలకు ప్రత్యక్షంగా సహకరించి.. టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగించారని ఆరోపించారు. వైసిపి కార్యకర్తలలా పనిచేస్తున్న అధికారులను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పట్టభద్రులు, టీచర్స్ ప్రభుత్వతీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో, టీచర్స్‌లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ఫలితాలతో అర్థమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి రమణరెడ్డి, మాజీ కార్పొరేటర్లు పిట్టీ సత్య నాగేశ్వర్ రావు, మమిడాల మధు, పమిడి రవి, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కువ్వరపు.బాలాజీ, పుట్టా.అజయ్ రెడ్డి, మోయుధిన్, మహేందర్ రెడ్డి, కెపి.చౌదరి, నన్నే సాహెబ్, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు
జిల్లా పరిధిలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని విద్యుత్ పంపిణీ సంస్థ ఛీఫ్ మెనేజర్ హెచ్‌ఆర్‌డి డిఎస్.వరకుమార్ ఆదేశించారు. శుక్రవారం విద్యుత్ భవన్‌లోని స్కాడ విభాగంలో జిల్లాలోని అధికారులతో ఎస్.ఇ.తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయోమెట్రిక్ పరికరాలు ఎక్కడైనా పనిచేయకపోతే వెంటనే వాటిని వాడుకలోకి తీసుకురావాలని ఎస్.ఇ.కి సూచించారు. ఉద్యోగులంరూ సమయాపాలన పాటించాలన్నారు. జిల్లాలోని అధికారులు ఆఫీసులకు సర్ప్రైజ్ విజిట్స్ చేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి ఉద్యోగి తను పనిచేస్తున్న ప్రాంతంలోనే నివాసం ఉండాలన్నారు. విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు చేసిన సమయంలో సిబ్బంది పనిచేసే ప్రాంతంలో నివాసం లేరని గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. జిల్లా కేంద్రంలో శిక్షణ తీసుకొనే ఉద్యోగులు సైతం సమయాపాలన పాటించాలని అందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే మెమోలు ఇవ్వాలన్నారు. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మెయింటనెన్సు ఖచ్చితంగా చేయాలని ఎక్కడైనా పోల్స్‌కు క్రిపర్స్ అల్లుకున్నట్లు గుర్తిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత ఉద్యోగి వారి పరిధిలోని 33 కె.వి. 11 కె.వి. ఫీడర్స్‌ను పెట్రోలింగ్ చేసుకోవాలని ప్రతి ఫీడర్‌ను జియో ట్యాగింగ్ చేయాలన్నారు. హెచ్.టి.మీటరింగ్ ఎల్.టి.మీటరింగ్ సర్వీసులు రిలీజ్ చేయు సమయంలో కంపెనీ నిర్ధేశించిన నిర్ధేశకాలను ప్రమాణాలను ఖచ్చితంగా అధికారులు పాటించాలన్నారు. మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లకు సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దదృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా బ్రేకర్స్ మరమ్మతులకు గురైతే వెంటనే వాటిని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని ఎక్కడా డైరెక్ట్ చేయరాదన్నారు. ఉద్యోగస్తులపై డిసిప్లినరీ కేసులు ఉండి షోకాజ్ నోటీసులు ఇచ్చి ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు ప్రతి నెల వాటిపై రివ్యూ చేయాలని తెలిపారు. రెవెన్యూ వసూళ్లు పెంచాలని అధికారులకు తెలిపారు. డి.సి.లిస్ట్‌లను పక్కాగా చేయాలని రెవెన్యూ సిబ్బంది ఫీల్డ్ నుండి వచ్చిన డి.సి.లిస్ట్‌ను రివ్యూ చేయాలన్నారు. కార్పొరేట్ ఆఫీస్ తిరుపతి వచ్చిన ప్రత్యేక బృందం సెంట్రల్ ఆఫీస్‌లోని పలు రికార్డ్‌లను తనిఖీ చేశారు. కార్పొరేట్ ఆఫీస్ సిబ్బంది ప్రతి సంవత్సరం సెంట్రల్ ఆఫీస్ రికార్డులను తనిఖీ చేయడం జరుగుతుందని దానిలో భాగంగా నగరానికి వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఎస్.ఇ. బి.వెంకటసుబ్బయ్య, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, జిల్లాలోని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, డివిజన్ ఆఫీస్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్, సీనియర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE-CUM-MACT OF CHITTOOR
M.V.O.P.No. 311 of 2016

Between:
B.Malla Reddy ... Petitioner
And:
Valluru Anantha Padmanabha Reddy(died) & Others ... Respondents

SUMMONS TO THE RESPONDENTS NO.6 & 7

To
R-6)V.Vishnu
D/o Late Valleru Anantha Padmanabha Reddy
R-7)V.Harshavardhana Reddy
S/o Late Valleru Anantha Padmanabha Reddy,
Both are R/at Venkannapalem Village,
Manugolu Mandal, Nellore District
Madam/Sir

Please take notice that the above named petitioner filed the above O.P as against both of you and others,Claiming compensation for the injuries sutained by the petitioner and the above O.P. is posted to **13-04-2023** for your apperance before the said court. Please be present on the said at about 10-30 AM either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided as exparte in your absence.

Sd/- K.VENKATESULU REDDY
Advocate for Plaintiff
Place : Chittoor, Date: 09-03-2023

నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 465 / 2021

నెల్లూరు సుశీలమ్మ – వాది
Vs
పూండ్ల సుబ్బా రావు – ప్రతివాది

To,
పూండ్ల సుబ్బా రావు, తండ్రి లేట్ **సుందరం,**
ఆటో డ్రైవర్, నివాసం: 3వ మైలు,
బి.ఆర్.అంబేద్కర్ నగర్, నవలాకుల గార్డెన్,
నెల్లూరు రూరల్ మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు
పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-03-2023 దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి. రమేష్, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 172 / 2022

వల్లెపు మోహన్ కుమార్ – వాది
Vs
1. **బెల్లంకొండ జయమ్మ**
2. **బెల్లంకొండ వాణి**
3. **బెల్లంకొండ చిన్నయ్య** – ప్రతివాదులు

To,
D2. బెల్లంకొండ వాణి, భర్త బెల్లంకొండ చిన్నయ్య,
డోర్ నెం. 25/2/613, కేశవనగర్, వేదాయపాళెం,
నారాయణ స్కూల్ దగ్గర, నెల్లూరు సిటీ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు
పై నెంబరు గల దావాలో వాది తన అగ్రిమెంట్‌ను రిజిష్టరు చేయమని కోరుచూ దావా దాఖలు చేసి వున్నందున, సదరు దావాలో 2వ ప్రతివాది నోటీసు నిమిత్తం **తే31-03-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.వి. శ్రీనివాస రావు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.